**పత్రికా ప్రకటన** తేది.05-02-2017.

# ట్రామాకేర్ సెంటర్స్, ప్రైవేట్ అంబులెన్స్ మరియు 108 సిబ్బందితో నగర ట్రాఫిక్. డి.సి.పి సమీక్ష.

ఈ రోజు ది.05.02.2017న ఇందిరాగాంధి మున్సిపల్ స్టేడియం ఎదురుగా ఉన్న వ్యాస్ కాంప్లెక్స్ నందు ఉన్న ట్రాఫిక్ కన్ఫరెన్స్ హాలు నందు విజయవాడ నగరాన్ని యాక్సిడెంట్ రహిత నరంగా తీర్చిదిద్దాలనే ఉద్ధేశంతో నగరంలోని ట్రామాకేర్ సెంటర్స్, ప్రవేటు అంబులెన్స్, 108 అంబులెన్స్ డ్రైవర్లు మరియు మెడికల్ అసిస్టెంట్స్ వారితో నగర డిప్యూటీ పోలీస్ కమిషనర్ ట్రాఫిక్ శ్రీ కాంతిరాణా.టి గారు సమీక్ష నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా చీఫ్ మెడికల్ అధికారి, రెడ్‌క్రాస్ సొసైటి, విజయవాడ శ్రీ మధన్ మోహన్ గారు హజరైనారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డి.సి.పి గారు మాట్లాడుతూ విజయవాడ సిటీలో రోడ్ యాక్సిడెంట్స్ డెత్‌రేట్ తగ్గించాలనే ఉద్ధేశంతో ఈ సమావేశం నిర్వహిస్తునట్లు తెలిపారు. 2016 సంవత్సరంలో మొత్తం 1640 యాక్సిడెంట్లు జరిగినాయి. వీటిలో మేజర్ యాక్సిడెంట్లు 362 ఈ ప్రమాదాలలో మరణించినవారు 381. మరియు మొత్తం ప్రమాదాలలో 1608 గాయాలపాలయ్యారు.రాజధాని నగరం అయిన విజయవాడ గుండా రెండు ప్రధాన రహధారులు (నేషనల్‌హైవేలు) ఉన్నాయి. ఎక్కువగా నేషనల్ హైవేల పైనే ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ సంవత్సరంలో నగరంలో యాక్సిడెంట్ రేటును తగ్గించాలనే ఉద్ధేశంతోనే మీ అందిరి (ట్రామాకేర్ సెంటర్స్, ప్రవేటు అంబులెన్స్, 108 అంబులెన్స్ డ్రైవర్లు మరియు మెడికల్ అసిస్టెంట్స్)తో సమావేశం అయినట్లు తెలిపారు.

ప్రమాదం జరిగిన వెంటనే మనందరి బాగస్వామ్యంతో ప్రమాదానికి గురియైన వారిని ఆలస్యం కాకుండా ప్రధమ చికిత్స అందించి వీలైనంత త్వరగా వారికి తగిన చికిత్స అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని, ఈ సమయంలో ప్రాణం రక్షించడం కొరకు మానవత్వంతో మనం అందరం బాగస్వామ్యం కావాలని కోరారు. అంతేకాకుండా విజయవాడ నగరంలో మొత్తం 10 మంది ఇన్స్‌పెక్టర్లు ట్రాఫిక్ విభాగంలో పనిచేస్తునట్లు తెలిపారు. వీరందరికి వారి వారి పరిధిలో ఉన్న ట్రామాకేర్ సెంటర్స్, ప్రైవేటు అంబులెన్స్, 108 అంబులెన్స్‌ల సమాచారం సేకరించి అందుబాటులో ఉంచుకోవల్సిందిగా సూచించారు.

ముఖ్యఅతిథి అయిన చీఫ్ మెడికల్ అధికారి, రెడ్‌క్రాస్ సొసైటి, విజయవాడ శ్రీ మధన్ మోహన్ గారు మాట్లాడుతూ...రోడ్డు యాక్సిడెంట్ బాధితుల రక్షణలో భాగంగా ప్రమాదం జరిగిన వెంటనే గాయపడిన వారికి ప్రధమ చికిత్స ఏవిధంగా చేయాలనే అంశంపై ట్రాఫిక్ పోలీసు వారికి శిక్షణ ఇస్తాము అన్నారు. అంతేకాకుండా ప్రజలందరూ రక్తదానం చేయాలి. రక్తదానాన్ని ప్రోత్సహించడం వలన ప్రమాదాల బారిన పడినవారికి ఎంతో ఉపయోగపడుతుంది. రక్తదానంపై ప్రజలందరూ చైతన్యవంతులై రక్తధానం చేసి ప్రమాదాల బారిన పడినవారిని రక్షించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎ.సి.పి.లు శ్రీ సూర్యచంద్రరావుగారు, శ్రావణ్ కుమార్ గారు, ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్లు, ట్రాఫిక్ సిబ్బంది, యం.జే.నాయుడు, హెల్ప్, ఆంధ్రా, సన్‌రైజ్, గ్లోబల్ తదితర ఆసుపత్రుల నుండి మెడికల్ అసిస్టెంట్స్ మరియు నగరంలోని ట్రామాకేర్ సెంటర్స్, ప్రవేటు అంబులెన్స్, 108 అంబులెన్స్ డ్రైవర్లు మరియు మెడికల్ అసిస్టెంట్స్ పాల్గోన్నారు.

---xx---